రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్



వార్త

# ప్రజాసమస్యలు పరిష్కారానికి నోచుకునేనా!

-బుట్టదాఖిలవుతున్న మండల తీర్మానాలు
-నీరుగారుతున్న ప్రజాప్రతినిధుల బాధ్యతలు
-అధికారులు, ప్రజాప్రతినిధుల మధ్య సమన్వయ లోపం
-ప్రజలకు శాపంగా మారిన పాలన
-నేడు మాడ్గుల మండల సర్వసభ్య సమావేశం




**మాడ్గుల, జనవరి03, ప్రభాతవార్త:**
మండల పరిషత్ సమావేశాలు నీరుగారుతున్నాయి. ప్రజల నమ్మకాలను వమ్ముచేస్తూ ప్రభుత్వ ఆశయాలను తూట్లు పొడుస్తున్నాయి. మూడు నెలలకొకసారి జరిగే సర్వసభ్య సమావేశాలు ప్రజల సమస్యల పరిష్కారానికి వేదికగా చేసుకోవాలి గానీ ప్రజాప్రతినిధులు, అధికారులు మమ అనిపించి చప్పగా ముగిస్తున్నారు. సభలు సజావుగా సాగుతున్నా నేటికి మండలంలో అనేక సమస్యలు ప్రజలను వెంటాడుతూనే ఉన్నాయి. సమావేశాలలో తీర్మాణాలను ప్రవేశపెట్టి ప్రజలను మభ్య పెడుతున్నా వాటి అమలుకు మాత్రం నోచుకోవడంలేదు. గత తీర్మాణాలలో అనేకం పెండింగ్ ఉన్నట్లు ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇదీ మాడ్గుల మండల పరిషత్ గాడి తప్పిన పాలనకు నిదర్శనం. మిషన్ భగిరథ ద్వారా ప్రతి ఇంటికి మంచినీరు అందిస్తామని తీర్మాణం చేసి ఏళ్ళు గడుస్తున్నా నేటికి సంపూర్ణంగా చేపట్టలేకపోతున్నారు. విద్యాశాఖలో డిప్యుటేషలను రద్దు చేసి వారి సొంత స్థానాలకు పంపాలన్న తీర్మాణం సైతం అమలుకు నోచుకోలేదు. మండల పరిధిలోని ఇర్విన్ గ్రామం అంగన్‌వాడీ కేంద్రం, కొత్త బ్రాహ్మణపల్లి గ్రామంలోని గోపాలమిత్ర భవనాలు నిర్మాణాలను పూర్తి చేసుకోవడంతో భవనాలను ప్రారంభించేందుకు గత సంవత్సరం క్రితం తీర్మాణం చేసినా అది నేటికి కార్యరూపం దాల్చలేదు. దీంతోపాటు మండలంలో అనేక సమస్యలు ప్రజలను వెంటాడుతూనే ఉన్నాయి. అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నా పర్యవేక్షణ లోపంతో పాలన అస్తవ్యస్థ్యంగా మారిందని ప్రజలు అనుకుంటున్నారు. అధికారుల బాధ్యతరహితంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండల పరిధిలోని అందుగుల గ్రామంలో 33-11 కెవి సబ్‌స్టేషన్ ప్రారంభించినా అది వినియోగంలోకి రాకపోయే సరికి గత మండల సమావేశంలో స్వయంగా ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ జిల్లా అధికారులతో మాట్లాడి సబ్‌స్టేషన్‌ను వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించినా నేటికి అమలు నోచుకోవడంలేదు. మండల పరిషత్ తీర్మాణలపై ఇప్పటికే ప్రజలలో అపనమ్మకం ఏర్పడినట్లు బయట ప్రచారం జరుగుతుంది. మరీ బుధవారం జరిగే మండల సర్వసభ్య సమావేశంలో ఈదఫా ఎలాంటి తీర్మాణాలు ప్రవేశపెడుతారో అవి ఎప్పటికి అమలు నోచుకుంటాయోనని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.

# టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్‌ను కలిసిన కాంగ్రెస్ నేతలు

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్‌ను తాండూర్ కాంగ్రెస్ నేతలు మంగళవారం గాంధీ భవన్‌లో కలిశారు. టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు ఎం.రమేష్ మహారాజ్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, ఉత్తమ్ చంద్, పి.జనార్ధన్ రెడ్డి, తదితరులు మహేష్ గౌడ్‌ను కలిసి పార్టీ గురించి చర్చించారు.



# చేవెళ్ల గడ్డ ఇంద్రన్నను మరువదు..

-చేవెళ్ల నియోజకవర్గం అంటేనే నా ప్రాణం
-దేశ వ్యాప్తంగా తెలంగాణ ప్రభుత్వ పథకాలు అమలు
-రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పట్లోళ్ల సబితారెడ్డి వెల్లడి



రేఘడిఘనాపూర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పట్లోళ్ల సబితారెడ్డి



సింగప్పగూడలో సిసి రోడ్డును ప్రారంభిస్తున్న మంత్రి సబితారెడ్డి

**చేవెళ్ళ, డిసెంబర్ 3, ప్రభాతవార్త**
చేవెళ్ల గడ్డ ఇంద్రన్నను మరువదని, చేవెళ్ల నియోజకవర్గం అంటేనే నాకు ప్రాణమని, చేవెళ్లకు మా కుటుంబానికి విడదీయరాని బంధముందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పట్లోళ్ల సబితారెడ్డి అన్నారు. మంగళవారం చేవెళ్ల మండల కేంద్రంలో 85 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డులు, ఇంద్రారెడ్డి మెమోరియల్ పల్లె ప్రకృతి వనం పనులకు శంఖుస్థాపన, ప్రారంబోత్సవాలు చేశారు. అనంతరం రేగడిఘనపూర్‌లో కోటి రూపాయలతో నిర్మించనున్న బ్రిడ్జి పనులకు శంఖుస్థాపన, సింగప్పగూడ గ్రామంలో కోటి రూపాయలతో నిర్మించనున్న బ్రిడ్జి పనులకు శంఖుస్థాపన, 37లక్షల రూపాయలతో సిసి రోడ్డు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంబించారు. ఈ సందర్బంగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పట్లోళ్ల సబితారెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటైన సింగప్పగూడ గ్రామ పంచాయతీ తక్కువ కాలంలోనే ఎంతగానో అభివృద్ధి చేందిందని, బ్రిడ్జి నిర్మాణం పూర్తియితే గ్రామానికి రాకపోకలు మరింత మెరుగుపడుతాయన్నారు. సింగప్పగూడ గ్రామంలో ముస్లింలు ఉన్నప్పటికి ఏలాంటి కులమతాలకు తావులేకుండా రాజకీయాలు చేసే వారికి గ్రామాన్ని అదర్శంగా తీసుకోవాలన్నారు. సిఎం కెసిఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి రైతు బందు, రైతు బీమా అందిస్తూ దేశానికి అదర్శంగా నిలుస్తున్నారన్నారు. తెలంగాణ వస్తే తెలంగాణ ఏడారిగా మారనుందన్న వారికి రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కనువిప్పుకలుగుతుందన్నారు. తెలంగాణలో భూముల ధరలకు రెక్కలు వచ్చాయని, ఇంకా భూముల ధరలు విపరితంగా పెరుగుతాయన్నారు. తెలంగాణకు పోరుగు రాష్ట్రాలైన కర్ణాటక, మహరాష్ట్ర శివారు ప్రాంతాల భూములకు కూడ మంచి డిమాండ్ ఉందన్నారు. చేవెళ్లలో ఇంద్రన్నకు విడదీయని అనుబందం ఉందని, చేవెళ్ల నియోజకవర్గంను అభివృద్ధి చేయడంలో ముందుంటామన్నారు. చేవెళ్ల నియోజకవర్గంను సమస్యలు లేని నియోజకవర్గంగా మార్చడంతో పాటు అభివృద్ధి పథకవైపు నడిపిస్తామన్నారు. దేశావ్యాప్తంగా తెలంగాణ పథకాలను అమలు చేసేందుకు కసత్తులు చేస్తున్నారన్నారు. అలూరు ప్రాంతంలో పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి పాటుపడుతామన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలను కల్పించడం కోసం 80 వేల ప్రభత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు విడుదల చేశామన్నారు. తెలంగాణలో 3 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చిన ఘనత సిఎంకు దక్కిందన్నారు. చేవెళ్ల ఎంపి రంజీత్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం నిదులు విడుదల చేస్తుందన్నారు. సింగప్పగూడ గ్రామాన్ని అభివృద్ధి చేసినందుకు గ్రామ సర్పంచి ఆలీ చేసిన అభినందనీయమన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల కంటే తెలంగాణ అభివృద్ధిలో దుసుకుపోతుందన్నారు. గ్రామానికి 20 లక్షల సిసి రోడ్లకు నిధులు మంజూరు చేయనున్నామన్నారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ చిన్న చిన్న గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేయడంలో ప్రభుత్వం ముందుందన్నారు. గ్రామ పంచాయతీ భవనంను మంజూరు చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ క్రిష్ణారెడ్డి, ఎంపిపి మల్గారి విజయలక్ష్మి, జడ్‌పి టిసి మర్పల్లి మాలతీ, వైఎస్ ఎంపిపి శివప్రసాద్, ఎంపిటిసిలు రవీందర్‌రెడ్డి, రాములు, సర్పంచులు శైలజ, సురేందర్, మోహన్‌రెడ్డి, శివారెడ్డి, జాంగీర్, జంగారెడ్డి, ఆలీ, నర్సింలు, నాయకులు గిరిధర్‌రెడ్డి, రాంరెడ్డి, మర్పల్లి క్రిష్ణారెడ్డి, బాలరాజ్, మార్కెట్ కమిటి చైర్మన్ రంగారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి, రవీకాంత్‌రెడ్డి, మండల పార్టీ అద్యక్షుడు ప్రభాకర్ తదితరులు పాల్గోన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమం ఒక వరం



వీడియో సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సబితాఇంద్రారెడ్డి



మేడ్చల్ జిల్లాకలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి, కలెక్టర్ హరీశ్, అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య, మున్సిపల్ చైర్మన్లు, మేయర్లు, జిల్లా అధికారులు, తదితరులు

**రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 3, (ప్రభాతవార్త) :** ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెడుతున్న కంటి వెలుగు కార్యక్రమం బీద, పేద ప్రజలకు ఒక వరంలాంటిదని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ ఆమోయ్‌కుమార్‌తో కలిసి మంత్రి సబితా ఇంద్రారెడ్డి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు, జగదీష్‌రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావు, శ్రీనివాస్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి సోమేస్‌కుమార్‌లతో వీడియో కాన్ఫరెన్స్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక కన్న కొడుకులాగా ఆలోచించి గొప్ప ఆలోచనతో చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమం ఒక వరం లాంటిదన్నారు. ఈ నెల 18న ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించే కంటి వెలుగు కార్యక్రమం కోసం రంగారెడ్డి జిల్లాలో 80 టీంలను ఏర్పాటు చేస్తున్నట్లు, వీటికి అదనంగా మరో 5 టీంలు కూడ సిద్ధంగా ఉంచుతున్నట్లు తెలిపారు. ఈ గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు జిల్లా ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ఆమె పేర్కొన్నారు. ఈనెల 12 లోపు జిల్లా స్థాయి సమావేశం నిర్వహిస్తామని అన్నారు. జిల్లాలోని ప్రజాప్రతినిధుల సహాకారంతో 558 గ్రామ పంచాయతీలలో, మున్సిపాలిటీలలో ప్రతి వార్డుల్లో ప్రజలకు అవగాహన కల్పించి కంటి వెలుగు కార్యక్రమం విజవయంతం కోసం కృషి చేస్తామన్నారు. జిల్లాకు ఇప్పటికే 83వేల 645 రీడింగ్ గ్లాస్‌లు వచ్చాయని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపుడి గాంధీ, ఎంపీ లింగయ్య యాదవ్, ఎమ్మెల్సీలు వాణీదేవి, దయనంద్‌గుప్త, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ సత్తు వెంకటరమణరెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వెంకటేశ్వర్‌రావు, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ కమీషనర్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో**

## -అన్ని జిల్లాల కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్లు, మంత్రులతో కంటి వెలుగుపై మంత్రి హరీష్ రావు విడియో కాన్ఫరెన్స్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి జనవరి 3, ప్రభాతవార్త :** ఈ నెల 18వ తేదీ నుంచి రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుందని దీన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి టి.హరీశ్‌రావు, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం సాయంత్రం నగరంలోని బిఆర్‌కె భవన్ నుంచి ఆరోగ్యశాఖ మంత్రి టి.హరీశ్‌రావుతో పాటు పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా, మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ నుంచి మంత్రి మల్లారెడ్డి, జిల్లా కలెక్టర్ హరీశ్, జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. వీరితో పాటు డిఎంఅండ్‌హెచ్‌ఓ, సంబంధిత జిల్లా అధికారులు, మున్సిపల్ చైర్మన్లు, మేయర్లు, కమిషనర్లు, పలువురు ప్రజాప్రతినిధులు కూడ పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగ రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని అన్నారు. జిల్లాలో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయటానికి జిల్లాలో ఏర్పాట్లు జరుగుతున్నట్లు కలెక్టర్, డిఎంఅండ్‌హెచ్‌ఓ పేర్కొన్నారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో 27,51,810మందికి పరీక్షలు నిర్వహించాల్సి ఉందన్నారు. దీనికి సంబంధించి 79బృందాలను ఏర్పాటు చేయగ, జిహెచ్‌ఎంసిపరిధిలో 51బృందాలు, గ్రామీణ ప్రాంతాల్లో 10బృందాలు, మున్సిపల్ పరిధిల్లో 18బృందాలు ఉంటాయన్నారు. ఈ విషయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు అందరు కూడ సమన్వయంతో పనిచేయాలని మంచి కార్యక్రమం అని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతినిత్యం 300మందికి, అర్బన్, పట్టణ ప్రాంతాల్లో 400మందికి నిత్యం కంటి పరీక్షలు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. మండలాల వారీగ, మున్సిపాల్టీల వారిగ, గ్రామపంచాయతీల వారిగ నిర్వహించనున్నందున ఏర్పాట్లు ముందుగానే చేయాల్సి ఉంటుందన్నారు. ముందస్తు ప్రణాళికలు రూపొందించుకుని ఏర్పాట్లు సిద్ధం చేయాలని మంత్రి, కలెక్టర్ స్పష్టం చేశారు.

# జిల్లాను అన్ని రంగాల్లో ముందుంచాలి

- కలెక్టరేట్‌లో నూతన సంవత్సరంతో మంత్రి,కలెక్టర్‌ల చేత కేక్ కట్‌చేయించిన జిల్లా అధికారులు, సిబ్బంది



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో నూతన సంవత్సరం సందర్భంగ మంత్రి మల్లారెడ్డిని సన్మానించిన కలెక్టర్ హరీశ్, అదనపు కలెక్టర్లు నర్సింహ్మారెడ్డి, అభిషేక్ ఆగస్త్య, పాల్గొన్న పలువురు అధికారులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి జనవరి 3, ప్రభాతవార్త**
జిల్లాను అన్ని రంగాల్లో ముందుంచాలని అధికారులు, సిబ్బంది తమ వంతు కృషి చేయాలని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడినడ సూచించారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌కు వచ్చిన మంత్రి మల్లారెడ్డితో నూతన సంవత్సరం సందర్భంగ జిల్లా కలెక్టర్ హరీశ్, అదనపు కలెక్టర్లు నర్సింహ్మారెడ్డి, అభిషేక్ ఆగస్త్య, పలువురు అధికారులు,సిబ్బంది పాల్గొని మంత్రి చేత కేక్‌ను కట్ చేయించారు. ఈ సందర్భంగ మంత్రి మల్లారెడ్డిని కలెక్టర్,అదనపు కలెక్టర్లు సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగ మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరంలోని జిల్లాను అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో ఉంచాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. ఈ విషయంలో తన పూర్తి సహకారం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హరీశ్, అదనపు కలెక్టర్లు నర్సింహ్మారెడ్డి, అభిషేక్ ఆగస్త్య, డిఆర్‌ఓ లింగ్యానాయక్, ఆర్డీఓ రవి, కలెక్టరేట్ ఎఒ వెంకటేశ్వర్లు, ఆయా శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కల్వర్ట్‌పై అక్రమ నిర్మాణాలు

-పట్టించుకోని ఇరిగేషన్
-వర్షకాలం వస్తే ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు

**మొయినాబాద్, జనవరి 3,ప్రభాతవార్త :**
కల్వర్టును మూసివేసి అక్రమంగా నిర్మాణాలు వెలుస్తున్నాయి. గత సంవత్సరం ఏప్రిల్ 2022 సంవత్సరంలో ఇరిగేషన్ డిపార్ట్ మెంట్ అధికారులకు స్థానికులు ఫోటోతీసి ఫోన్‌చేసి చెప్పినా నేటికి ఎలాంటి చర్యలు లేవు, మొయినాబాద్ మండలంలోని చిల్కూర్ గ్రామ రెవెన్యూలో గల 256 సర్వేనెంబర్‌లో బీజాపూర్ జాతీయ రహదారి పై ఉన్న కల్వర్ట్ కు అడ్డుకట్టవేసి అక్రమంగా నిర్మాణాం చేపడుతున్నారు, వర్షకాలం మొయినాబాద్ పోలీస్‌స్టేషన్ నుండి కల్వర్టువరకు దారి వోంపు ఉండడంతో అక్కడ కల్వర్టును నిర్మించారు, గత సంవత్సరంలో 2022 ఎప్రిల్ నెలలో కాలువను తలపిస్తు కల్వర్టుద్వార వర్షం పోవడానికి ఉండేదని అన్నారు, కాని మొర్రం మట్టితో కల్వర్టు చుట్టు మూసివేసారు, ఈ విషయం పై అధికారులకు పిర్యాదు చేస్తే పెడచేవున పెట్టారని, మొర్రం మట్టితో పూడ్చిన సమయంలోనే ఫోన్‌చేసి సంబంధిత అధికారులకు పిర్యాదుచేసినా నేటికి ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం పట్ల స్థానికులు ఆచర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు. గత కోన్ని వారాల నుండి నుండి అక్కడ అక్రమంగా నిర్మాణాన్ని నిర్మిస్తున్నారు. వర్షకాలం వర్షపు నీరు పోకుండా అడ్డుగా సిమెంట్ ఇటుకలతో అడ్డుగా బావీని తలపించేలా ఏర్పాటుచేసి చుట్టు కనిపించకుండా మొర్రం మట్టితో పూడ్చివేసారు, వర్షకాలం వరదనీరు కు అడ్డుగా వేసారని వర్షకాలం వస్తే జాతీయ రహదారి కావడంతో ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు తప్పవని స్థానికులు ఆరోపిస్తున్నారు, ఈ విషయం పై సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు, స్థానికులు ప్రయాణికులు అధికారులను కోరుతున్నారు.



ప్రస్తుతం కల్వర్టుకు అడ్డంగా అక్రమంగా వెలుస్తున్న నిర్మాణం

# కేంద్ర ప్రభుత్వ పథకాలు మైనార్టీలకు అందేలా చర్యలు చేపట్టాలి

-జాతీయ మైనార్టీ కమిషన్ సభ్యురాలు సయ్యద్ షాహిజాది
-జిల్లా కలెక్టరేట్‌లో సమీక్షించిన వైనం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి జనవరి 3, ప్రభాతవార్త**
కేంద్ర ప్రభుత్వ పథకాలు మైనార్టీలకు అందేలా తగు చరనయలు తీసుకోవాలని, సంక్షేమం, అభివృద్ధి వందశాతం అమలు జరిగేలా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జాతీయ మైనార్టీ కమిషన్ సభ్యురాలు సయ్యద్ షాహిజాది స్పష్టం చేశారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్యతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగ జాతీయ మైనార్టీ కమిషన్ సభ్యురాలు సయ్యద్ షాహిజాది మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగ మైనార్టీల సంక్షేమం, వారి అభివృద్ధికి ఉద్దేశించి ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలను ఆయా శాఖల అధికారులు పూర్తి స్థాయిలో అమలు చేసేలా అంకితభావంతో కృషి చేయాలని అన్నారు. ప్రతి మూడు నెలలకు ఓసారి మైనార్టీలకు సంబంధించి పథకాలపై సమీక్ష సమావేశాలు నిర్వహించాలని పురోగతి ఏ స్థాయిలో ఉన్నాయనే వివరాలు తెలుస్తాయన్నారు. షీటీమ్స్ వివరాలను ఆయా శాఖల కళాశాలలు, పాఠశాలలు, విద్యార్థులు, యువతులతో పాటు మహిళలకు తెలియజేయాలన్నారు. దీని కోసం ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న మైనార్టీల కోసం చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను వందశాతం అమలు చేయాలన్నారు. అంకితభావంతో, సమర్ధవంతంగ పని చేస్తే ఎంతో మంది జీవితాలలో మార్పు వస్తుందని, ప్రభుత్వ లక్ష్యం కూడ నెరవేరుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం అందించే పథకాలు పలు అంశాలతో పాటు ప్రధాన మంత్రి పదిహేను సూత్రాల పథకం అమలు తీరుపై సంబంధిత జిల్లా శాఖల అధికారులతో ఆమె అడిగి తెలుసుకున్నారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య, డిఆర్‌ఓ లింగ్యానాయక్, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి నవీన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రీజనల్ లేవల్ కోఆర్డినేటర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి పద్మజారాణి, డిఇఓ విజయకుమారి, జిల్లా సంక్షేమ అధికారి పావని, బిసి అధికారి ఝూన్సీ రాణి, లీడ్‌బ్యాంక్ మేనేజర్ కిషోర్, ఆర్‌అండ్‌బి ఇఇ శ్రీనివాస్‌మూర్తి, పేట్‌బషీరాబాద్ ఎసిపి రామలింగరాజు, కీసర ఆర్డీఓ రవి, జిల్లా యువజన క్రీడల అధికారి బలరామరావు, ఆయాశాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో మైనార్టీల సంక్షేమం, అభివృద్ధిపై జరిగిన సమీక్షలో మాట్లాడుతున్న జాతీయ మైనార్టీ కమిషన్ సభ్యురాలు సయ్యద్ షాహిజాది, పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య,పాల్గొన్న జిల్లా అధికారులు

# అనుమతి లేని నిర్మాణాలు..నేతల అండదండలు

-నోటీసులకే పరిమితమైన అధికారులు

**ఘట్‌కేసర్, జనవరి 3, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మండలంలోని చౌదరిగూడ గ్రామపంచాయతీ పరిధిలో అనుమతి లేకుండా పలు చోట్ల నిర్మాణాలు జరుగుతున్నాయి. ప్రజాప్రతినిధులు, నాయకులు సహకారంతో నిర్మాణదారులు యధేచ్చగా అక్రమ కట్టడాలు చేస్తున్నారు. జాతీయ రహదారి పక్కన పలు చోట్ల ఏలాంటి అనుమతి లేకుండా షెడ్లు ఏర్పాటు చేసి హోటళ్లు, ఇతర వ్యాపారాలు చేస్తున్నారు. ఎస్‌వైఆర్ గార్డెన్ వెనుక అక్రమంగా భారీ షెడ్డు వేయగా ప్రజాప్రతినిధులు పెద్ద మొత్తంలో ముడుపులు పుచ్చుకొని మిన్నకుండిపోవడంతో అధికారులు విచారణ జరిపి పాక్షికంగా కూల్చీవేశారు. జోడిమెట్ల నుంచి చౌదరిగూడ రోడ్డులో అక్రమంగా షెడ్డు వేసుకొని దుకాణాలు ప్రారంభిస్తున్నారు. సాదత్‌ఆలీగూడలో గ్రామపంచాయతీ నుంచి ఏలాంటి అనుమతి పొందకుండా 400 గజాల్లో షెడ్డు నిర్మించారు. పాత ఇంటి నంబర్‌తో దర్జాగా భారీ షెడ్డు వేసి నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారు. అక్రమ నిర్మాణాలతో హెచ్‌ఎండిఏ, గ్రామపంచాయతీలకు రావాల్సిన ఆదాయానికి నిర్మాణదారులు గండి కొడుతుండగా ప్రజాప్రతినిధులు, నాయకులు మాత్రం తమకు రావాల్సిన ముడుపుల కోసం అన్వేశిస్తున్నారు. ఈవిషయమై పంచాయతీ కార్యదర్శి శోభారాణిని వివరణ కోరగా సాదత్‌ఆలీగూడలో పాత ఇంటి నంబర్‌తో నిర్మించిన షెడ్డుకు రెండుసార్లు నోటీసులు జారీ చేశామని తెలిపారు. అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు వస్తే విచారణ జరిపి కూల్చి వేస్తామని, నిర్మాణదారులు హెచ్‌ఎండిఏ, పంచాయతీల నుంచి అనుమతి తీసుకుంటేనే నిర్మాణాలు చేసుకోవాలని ఆమె స్పష్టం చేశారు.



చౌదరిగూడ పంచాయతీ సాదత్ ఆలీగూడలో అక్రమంగా నిర్మించిన షెడ్డు

# మహిళా సాధికారతకు నిలువెత్తు రూపం సావిత్రిబాయి

- జాతీయ బీసీ సంఘం సభ్యులు రాజ్‌కుమార్
- ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**తాండూరు, జనవరి 3, ప్రభాతవార్త :** మహిళా సాధికారతకు నిలువెత్తు రూపం సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే అని జాతీయ బీసీ సంఘం కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్‌కుమార్ అన్నారు. భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 192వ జయంతి ఉత్సవాలను తాండూరులో ఘనంగా నిర్వహించారు. తాండూరులోని మహాత్మా జ్యోతిబాయి పూలే వెనుకబడిన తరగతుల బాలిక పాఠశాలలో నిర్వహించిన వేడుకలలో బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు రాజ్‌కుమార్ పాల్గొని సావిత్రిబాయి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బలహీన వర్గాల కోసం, మహిళల సాధికారత కోసం సావిత్రిబాయి పూలే చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ.. దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయిపూలే జయంతి వేడుకలు బీసీ సంఘం ఆద్వర్యంలో విద్యార్థులతో కలిసి నిర్వహించుకోవడం గర్వంగా ఉందని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. ప్రతి మహిళ సావిత్రిబాయిని ఆదర్శంగా తీసుకొని బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆమే స్ఫూర్తితో నేడు మహిళలు విద్య, ఉద్యోగం, ఆర్థిక రాజకీయ, సాంఘిక, సంస్కృతిక రంగాలలో రాణిస్తున్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సావిత్రిబాయి పూలే ఆశయాలకు అనుగుణంగా ప్రతి మండల కేంద్రంలో ఒక మహిళా కళాశాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సఘం రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ షకూర్, జిల్లా నాయకులు గడ్డం వెంకటేష్, ప్రిన్సిపాల్ పందరయ్య, వైస్ ప్రిన్సిపాల్ వి.రూపారాణి, తాండూరు నియోజకవర్గ బీసీ సంఘం కార్యదర్శి రాధాకృష్ణ, సోషల్ మీడియా ఇంచార్జ్ బస్వరాజ్, యువనాయకులు జుంటుపల్లి వెంకట్, నాగరాజు, సాయి ప్రసాద్, రాఘవేందర్, మతిన్, మహాదేవ్, సురేందర్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

## విద్యార్థులకు ఆహారం సక్రమంగా అందించాలి



హైస్కూల్‌లో మధ్యాహ్నభోజనాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావనియాదవ్

**ఘట్‌కేసర్, జనవరి 3, ప్రభాతవార్త:** పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్నభోజనం సక్రమంగా అందించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆమె మధ్యాహ్నభోజనాన్ని తనిఖీ చేశారు. వంటగదిని తనిఖీ చేయగా వాడిపోయిన కూరగాయలు, నాసిరకం బియ్యం ఉండటంతో ఆమె నిర్వహాకులకు కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. విద్యార్థులకు అందిస్తున్న బోజనాన్ని ఆమె చూసి నాణ్యతపై ఆరా తీశారు. మేను ప్రకారం విద్యార్థులకు కూరగాయలు, గుడ్లు ఇవ్వాలని తెలిపారు. విద్యార్థుల మరుగుదొడ్లు పరిశీలించి శుభ్రత పాటించాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులు కె.పాపిరెడ్డి, మాజీ వార్డు సభ్యులు రహీముద్దీన్, నాయకులు కందకట్ల మాధవరెడ్డి తదితరులు ఉన్నారు.

### పీఆర్‌టీయు ప్రధాన కార్యదర్శిగా చైతన్య ఎన్నిక

**ఘట్‌కేసర్, జనవరి 3, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండల పీఆర్‌టీయూ ప్రధాన కార్యదర్శిగా పి.చైతన్య ఎన్నిక అయ్యారు. చౌదరిగూడ యుపిఎస్‌లో ఎస్‌జిటిగా విద్యాభోధన చేస్తున్న చైతన్యను నియమించారు. మండల ప్రధాన కార్యదర్శిగా విధులు నిర్వహించిన సిహెచ్.ఆనంద్‌రెడ్డి ఇటీవల జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కావడంతో ఆయన స్థానంలో ఆమెను ఎన్నుకున్నారు. పీఆర్‌టీయూ మండల అధ్యక్షులు వి.రామ్‌నాథ్‌రెడ్డి అధ్యక్షతన మండల కార్యవర్గం ఏర్పాటు చేసి అందరి ఆమోదంతో చైతన్యను ఎంపిక చేశారు. ఈసందర్భంగా ఆమెను శాలువా, పూలదండలతో సన్మానించి అభినందించారు. ఈసమావేశంలో జిల్లా అధ్యక్షులు రామేశ్వర్‌గౌడ్, ప్రధానకార్యదర్శి ఆనంద్‌రెడ్డి, జంగారెడ్డి, నరేందర్, వెంకట్‌రాంరెడ్డి, సాంబమూర్తి, రాజు, మంజుల, రజిత, అనిల్‌రెడ్డిలు పాల్గొన్నారు.

### అయ్యప్పస్వాముల పయనం..క్యాలెండర్ ఆవిష్కరణ

**ఘట్‌కేసర్, జనవరి 3, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ పంచాయతీ పరిధిలోని అయ్యప్పస్వాములు కేరళలోని శబరిమలకు తరలివెళ్లారు. గురుస్వామి కట్ట అంజనేయులు ఆధ్వర్యంలో పలువురు దీక్షాపరులు శ్రీసీతారామంజనేయస్వామి దేవాలయ ఆవరణలో ఇరుముడి పుచ్చుకొని ఆర్టీసీ ప్రత్యేక బస్సులో బయలు దేరి వెళ్లారు. ఈసందర్భంగా కట్ట అంజనేయులు ఆధ్వర్యంలో రూపొందించిన 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కర్రె రాజేశ్, మాజీ ఎంపిటిసి కుర్ర విఘ్నేశ్వర్‌గౌడ్, చౌదరిగూడ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కట్ట అంజనేయులుగౌడ్, మాజీ అధ్యక్షులు బండ్లగూడెం అనిల్‌కుమార్‌గౌడ్, నాయకులు మొగుళ్ల సంతోష్‌గౌడ్, పోలగోని రాములుగౌడ్, అయ్యప్పస్వాములు తదితరులు పాల్గొన్నారు.

### రోగులకు మెరుగైన వైద్యసేవలందించాలి: చైర్‌పర్సన్



ఘట్‌కేసర్ బాలాజీనగర్‌లో బస్తీదవాఖానా నిర్వహణను తెలుసుకుంటున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్

**ఘట్‌కేసర్, జనవరి 3, ప్రభాతవార్త:** బస్తీదవాఖానాకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ 16వ వార్డులోని బాలాజీనగర్‌లో బస్తీదవాఖానాను మంగళవారం ఆమె సందర్శించారు. బస్తీ దవాఖానాకు ప్రతిరోజు 50 నుంచి 70 మంది వరకు పేదప్రజలు ఉచిత వైద్య సేవల కోసం వస్తున్నారని, వారికి తగిన వైద్యపరీక్షలు చేసి, ఉచిత మందులు ఇవ్వడం అభినందనీయమన్నారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో వైద్యఖర్చులు అధికంగా ఉండటంతో ఆర్థిక స్థోమత లేక ప్రభుత్వం ప్రారంభించిన బస్తీ దవాఖానాకు వస్తారని వైద్యులు, నర్సులు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. చిన్నపిల్లల టీకా కేంద్రాన్ని పరిశీలించిన ఆమె వ్యాధి నిరోధక టీకాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వైద్యులు ప్రణేందర్‌రెడ్డి, నాయకులు సార శ్రీనివాస్‌గౌడ్, పిట్ల విజయ్ తదితరులు ఉన్నారు.

### మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**ఘట్‌కేసర్, జనవరి 3, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో అనారోగ్యంతో చనిపోయిన షేక్‌రఫిక్ షరీఫ్ కుటుంబానికి మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ ఆర్థికసాయం అందజేశారు. బాలాజీనగర్‌కు చెందిన షరీఫ్ గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ చనిపోవడంతో మంగళవారం మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్ మృతుని ఇంటికి చేరుకొని కుటుంబసభ్యులను పరామర్శించి రూ.5 వేలు ఆర్థిక సాయంగా అందజేశారు. పేదలకు ఆపద సమయంలో ఎల్లప్పుడూ సేవలు అందించేందుకు సిద్ధంగా ఉంటామని ఆమె భరోసా ఇచ్చారు. నాయకులు కుతుబుద్దిన్, సలీం, అస్లాం, జహంగీర్, విజయ్ ఉన్నారు.

### ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలి

**కీసర, జనవరి3, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతాన్ని పెంచడానికి ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య అన్నారు. మండలంలోని చీర్యాల, తిమ్మాయిపల్లి గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన బోధన చేయడం జరుగుతుందన్నారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలలకు రాష్ట్ర ప్రభుత్వం కోట్ల రూపాయల నిధులను వెచ్చించిందన్నారు. ప్రభుత్వం ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఈఓ విజయకుమారి, సర్పంచ్‌లు తుంగ ధర్మేందర్, పిడిశెట్టి పెంటయ్య, చీర్యాల ఉపసర్పంచ్ జిల్లాల తిరుమల్‌రెడ్డి, ఏఎంఓ రవీందర్ రాజు, ప్రధానోపాధ్యాయులు బాలక్రిష్ణ, ఏఈ జగపతిబాబు తదితరులు పాల్గొన్నారు.



చీర్యాల ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి అడిగి తెలుసుకుంటున్న అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య

# సావిత్రిబాయిపూలేకు ఘన నివాళి



పోచారం మున్సిపల్ రాజీవ్ గృహకల్ప కాలనీలో సావిత్రి భాయి పూలే జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సీఐటీయు మండల కార్యదర్శి సబిత తదితరులు.



ఘట్‌కేసర్‌లో సావిత్రిబాయి పూలేకు నివాళులు అర్పిస్తున్న ఎఐఎస్ఎఫ్ నాయకులు

**ఘట్‌కేసర్ రూరల్‌లో**

**ఘట్‌కేసర్ రూరల్, జనవరి 3, ప్రభాతవార్త:** సావిత్రి భాయి పూలే జయంతి రోజును ప్రభుత్వం ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించాలని సీఐటీయూ మండల కార్యదర్శి ఎన్.సబిత అన్నారు. పోచారం మున్సిపల్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీలో మంగళవారం సీఐటీయు, ఐద్వా, కేవీపిఎస్‌ల ఆధ్వర్యంలో సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల కార్యదర్శి జి. నాగమణి, ఉపాధ్యక్షురాలు కే. అలివేలు, బి.సునీత, సీఐటీయు నాయకులు శాంతమ్మ, శ్రావణి, జంగమ్మ, ఐలమ్మ, కె. రాణి, ప్రవీల, విజయ తదితరులు పాల్గొన్నారు.

**ఘట్‌కేసర్‌లో**

**ఘట్‌కేసర్, జనవరి 3, ప్రభాతవార్త:** సామాజిక విప్లవ మూర్తి సావిత్రిబాయిపూలే దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని ఎఐఎస్ఎఫ్ నాయకులు అన్వర్, వీరబోయిన మహేశ్ అన్నారు. ఘట్‌కేసర్‌లో మంగళవారం సంఘ సంస్కర్త-తొలిమహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయిపూలే జయంతిని నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద ఆమె చిత్రపటానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు.

**కీసరలో మండలంలో**

**కీసర, జనవరి3, ప్రభాతవార్త:** సంఘ సంస్కర్త తొలి మహిళా ఉపాధ్యాయిని, రచయిత్రి సావిత్రిబాయి పూలే 192వ జయంతి వేడుకలను మంగళవారం పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయ శాసనమండలి ఫ్లోర్ లీడర్ కాటేపల్లి జనార్దన్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఆమే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రమాదేవి, వైస్ ఎంపిపి జలాల్‌పురం సత్తిరెడ్డి, ఎంపిటిసి వెంకట్‌రెడ్డి, మేడ్చల్ జిల్లా పిఆర్‌టియు ప్రధాన కార్యదర్శి శ్రీధర్, శామీర్‌పేట్ మండల అధ్యక్షులు రామిడి వెంకట్రామిరెడ్డి, మల్కాజిగిరి మండల అధ్యక్షులు శ్రీనివాసరావు, మేడ్చల్ జిల్లా మాజీ అద్యక్షులు రామిడి గోపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు భూపాల్‌రెడ్డి, విలియమ్స్, విజయశ్రీ, పుష్పలత, వేదవతి, శశిరేఖ, శ్రీశైలంరెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

**శామీర్‌పేట మండలంలో**

**శామీర్‌పేట, జనవరి 3, ప్రభాతవార్త :** సంఘ సంస్కర్త, మహిళల విద్యావ్యాప్తికి విశేష కృషి చేసిన సావిత్రాబాయి పూలే జయంతి కార్యక్రమాన్ని శామీర్‌పేటలో నాయకులు నిర్వహించారు. మంగళవారం శామీర్‌పేటలోని సావిత్రిబాయిపూలె చిత్రపటానికి పూలమాల వేసి పలువురు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఎండి అష్రఫ్‌ఖాన్, వంగ వెంకట్‌రెడ్డి, బి.శశికాంత్‌యాదవ్, నిసార్ ఆహ్మద్‌ఖాన్, మహేశ్, సురేశ్, గణేశ్, సంతోష్, పాల్గొన్నారు.



కీసరలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్దన్‌రెడ్డి



శామీర్‌పేటలో సావిత్రిబాయిపూలే జయంతి సందర్భంగ ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన నాయకుల దృశ్యం

### ఫార్మాసిటీ భూ బాదితుల పోరాటంలో నర్సమ్మ పాత్ర మరువలేనిది: మాజీ ఎమ్మెల్యే

**యాచారం, జనవరి 03 ప్రభాతవార్త**

మండల పరిధిలోని తాడిపత్రి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు, ఫార్మాసిటీ భూ భాదితుల పోరాటం సంఘం సభ్యురాలు మోతకాని నర్సమ్మ సోమవారం రాత్రి మృతి చెందారు. గ్రామ సర్పంచ్ రమేష్ సమాచారం మేరకు మంగళవారం మాజీ ఎమ్మెల్యే, జాతీయ కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ముదిరెడ్డి కోదండరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఈసీ శేఖర్‌గౌడ్, టిపిసిసి కార్యదర్శి దండెం రామిరెడ్డిలతో కలిసి నర్సమ్మ పార్థీవ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. భాదిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా కోదండరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం, అభివృద్ధికి నర్సమ్మ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. అదే విధంగా ఫార్మాసిటీ భూ భాదితుల పోరాటంలో ఆమె పాత్ర మరువలేనిదన్నారు. ఆమె మృతి పార్టీకి తీరనిలోటన్నారు.

### మహిళా లోకానికి దిశానిర్దేశం సావిత్రిభాయి పూలే

**యాచారం, జనవరి 03 ప్రభాతవార్త :** టిఎస్ యుటిఎఫ్ మండలశాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఎంఈవో కార్యాలయంలో దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, విద్యాప్రధాత సావిత్రిభాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. యుటిఎఫ్ మండల అధ్యక్షుడు సలవాల నరసింహ మాట్లాడుతూ ...మహిళా విద్య కోసం తన వంతుగా ఎంతో కృషి చేశారని, నేడు సమాజంలో స్త్రీ చదువుకుంటుందంటే ఆమె కృషి ఫలితమేనన్నారు. ఈ ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి అంజయ్య, ఎస్‌టియు మండల అధ్యక్షుడు బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌నాయక్, పిడి దాస్, ఆనంద్ జోసెఫ్, ప్రధానోపాధ్యాయురాలు స్వరూపారాణి, సరిత, కృష్ణవేణి, యాదయ్య, సాబేర్ తదితరులు పాల్గొన్నారు.

### నూతన సంవత్సర క్యాలెండర్‌ను విడుదల చేసిన కలెక్టర్

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 3, (ప్రభాతవార్త) :** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ ఉద్యోగుల అసోసియేషన్ (ట్రేసా)కు సంబంధించిన క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ ఆమోయ్‌కుమార్ విడుదల చేశారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ ఛాంబర్ నందు నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, రెవెన్యూ సిబ్బంది, టీఎన్‌జీఓ, టీజీఓ జిల్లా నాయకులు, పాల్గొన్నారు.

## శ్రీ చింతల వెంకటేశ్వర దేవాలయంలో వేలంపాట

- దేవాలయ నూతన కమిటీ ఏర్పాటు



నూతన కమిటీతో ప్రమాణస్వీకరం చేయిస్తున్న పూజారి

**కొందుర్గు, జనవరి 3, (ప్రభాతవార్త) :** మండల పరిధిలోని సంజీవపురం చింతల శ్రీ వెంకటేశ్వర దేవాలయం నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్మన్‌గా కొలుముల రామకృష్ణ, ఉపాధ్యక్షుడిగా గుండేటి రాజనర్సింహ్మారెడ్డి, సభ్యులుగా రాఘవేందర్‌గౌడ్, మోత్కూరి పద్మమ్మ, నాగులపల్లి సుధాకర్‌గౌడ్, ఫాల్ధియా గోపాల్‌నాయక్, ఎద్దుల ఇస్తారయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా వచ్చే సంక్రాంతి జాతరకు సంబంధించి వేలంపాట నిర్వహించారు. అందులో భాగంగా చింతచెట్ల వేలం పాటలో ఫాల్ధియా రాజునాయక్ 30వేలకు, కొబ్బరి కాయల వేలం పాటకు కుంటోళ్ల రమేష్ 57వేలకు, లడ్డు ప్రసాదంకు కల్లెపు వెంకటయ్య 10వేలకు, టికెట్ల వేలము పాటలో ఫాల్ధియా రాజు నాయక్ 12,800లకు దక్కించుకున్నారు. అనంతరం ఆలయ పూజారి నూతన కమిటీ సభ్యులచే ప్రమాణస్వీకరం చేయించారు. ఈ కార్యక్రమంలో విశ్వనాథ్‌పూర్ సర్పంచి ఎలుగంటి శ్రీధర్‌రెడ్డి, వెంకిర్యాల సర్పంచి రాజమౌని లింగంగౌడ్, లక్ష్మీదేవిపల్లి సర్పంచి పసువుల నర్సింలు, పీఏసీఎస్ డైరెక్టర్ గిర్మి నర్సింలు, షాద్‌నగర్ గ్రంథాలయ కమిటీ డైరెక్టర్ చెక్కలి గోవిందన, పిర్జాపూర్ ఎర్రకొమ్ము నర్సింములు, చెక్కలి రమేష్, మాజీ ఎంపీటీసీ మాసయ్య గౌడ్, చిన్న లింగంగౌడ్, వెంకిర్యాల ఉప సర్పంచి శ్రీనివాస్, పి.మహేశ్వర్‌రెడ్డి, గుర్రంపల్లి మల్లయ్య, చెక్కలి సుధాకర్, కొలుముల యాదయ్య, పసుపుల బాలరాజు, కొలుముల అంజయ్య, చెక్కలి చెన్నయ్య, విష్ణువర్ధన్‌గౌడ్, సుందు రాములు, భూపాల్‌గౌడ్, కల్లెపు ఊసయ్య, కల్లెపు వెంకటయ్య, పసుపుల రవి, మోత్కూరి మల్లేష్, పాల్ధియా లక్ష్మీమస్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు బిఎంఆర్ చేయూత

**చౌడపూర్ జనవరి3, ప్రభాతవార్త :** క్రీడాకారులకు ఎల్లప్పుడు తన ప్రోత్సాహం ఉంటుందని మండల పరిధిలోని మందిపాల్ గ్రామంలో నిర్వహించే వాలిబాల్ టోర్నమెంట్ కొరకు ఐమాక్స్ లైట్స్ అవసరం ఉండడంతో 15వేల రూపాయలను ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్ రెడ్డి నిర్వాహకులకు అందించారు. ఈ కార్యక్రమంలో పాక్స్ వైస్ చైర్మన్ నాగరాజు, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, మండల బిఆర్ఎస్ పార్టీ సెక్రటరీ నర్సింలు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

## మైనార్టీల వ్యాపారాల కోసం సబ్సిడీతో కూడిన ఆర్థిక సహాయం : ఎంపిడిఓ

**శామీర్‌పేట, జనవరి 3, ప్రభాతవార్త**

ముస్లీంలు, సిక్కులు, పార్సీలు, బౌద్దులు, జైనులకు వారికి మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ నుంచి 2022-2023 ఆర్థిక సంవత్సరంలో వ్యాపారాల కోసం సబ్సిడీతో కూడిన ఆర్థిక సహాయం అందజేయటం జరుగుతుందని ఆసక్తి ఉన్న వారు ధరఖాస్తులు ఆన్‌లైన్‌లో చేసుకోవాలని శామీర్‌పేట ఎంపిడిఓ జి.వాణి పేర్కొన్నారు. మంగళవారం ఆమె పేర్కొంటూ శామీర్‌పేట మండలంలోని ముస్లీంలు, సిక్కులు, పార్సీలు, బౌద్దులు, జైనులకు అనుబంధ వ్యాపారాల ఏర్పాటుకు సబ్సిడీతో ఆర్థిక సహాయం మైనార్టీ కార్పోరేషన్ నుంచి అందించటం జరుగుతుందని ఆసక్తి ఉన్న వారు ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ధరఖాస్తుదారులు మైనార్టీ కమ్యూనిటీకి చెందిన వారై ఉండాలన్నారు. కుటుంబ ఆర్థిక ఆదాయం 50వేలు ఉండాలని, ఆధార్‌కార్డు లేదా తెల్ల రేషన్‌కార్డు (ఆహారభద్రత కార్డు) ఉండాలన్నారు. ధరఖాస్తుదారులు అందరు ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. జనవరి 5వ తేదీలోపు ధరఖాస్తులు ఆన్‌లైన్‌లో చేసుకోవాలని సూచించారు. వెబ్ పోర్టల్ హెచ్‌టిటిపి://టిఎస్ఒబిఎంఎంఎస్.సిజిజి.జిఒవి.ఇన్/టిఎస్ఎంఎస్ఎఫ్‌సి వెబ్ సైట్ టిఎస్ఎంఎఫ్‌సి.ఇన్‌లో ధరఖాస్తులు ఆన్‌లైన్‌లో చేసుకోవాలని ఎంపిడిఓ జి.వాణి సూచించారు.

### కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ పదవికి రాజ్‌కుమార్ రాజీనామా

**పెద్దేముల్, జనవరి 3, ప్రభాతవార్త:**

పెద్దేముల్ మండల కాంగ్రెస్‌పార్టీ యూత్ ప్రెసిడెంట్ పదవికి రాజీనామా చేసినట్లు తట్టెపల్లి గ్రామానికి చెందిన రాజ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీకి ఎనలేని సేవలు చేసిన పార్టీలో తగిన గుర్తింపు లేదని అన్నారు. కాంగ్రెస్‌పార్టీ బలోపేతానికి తన శక్తి వంచన లేకుండా కృషిచేసిన ఫలితం లేకపోయిందని అన్నారు. కాంగ్రెస్‌పార్టీ చేపట్టె కార్యాక్రమాలలో తనకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండానే కార్యాక్రమాలు నిర్వహిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇట్టి విషయమై కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర ఉపాధ్యాక్షులకు, ప్రధానకార్యదర్శికి, జిల్లా పార్టీ అధ్యక్షులకు, మండల అధ్యక్షులకు తెలిపిన స్పందన లేదని అన్నారు. యూత్ ప్రెసిడెంట్ పదవికి రాజీనామ చేసినపత్రాన్ని జిల్లా అధ్యక్షులకు పంపినట్లు ఆయన తెలిపారు.

## కలెక్టరేట్‌లో జరిగిన జిల్లా యువజన ఉత్సవాలు

- గెలుపొందిన వారికి సర్టిఫికెట్ల ప్రధానం
- పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి జనవరి 3, ప్రభాతవార్త**

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని ప్రజావాణి హాల్‌లో జిల్లా యువజన ఉత్సవాలు-2023 నిర్వహించారు. విజేతలకు జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి పాల్గొని సర్టిఫికెట్లను అందజేశారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా యువజన ఉత్సవాలు నిర్వహించి పలు పోటీలను వైభవంగ నిర్వహించారు. జిల్లా యువజన, క్రీడల అధికారి బలరామరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. దీనిలో నృత్యంలో 7 గ్రూపులు, జానపదగీతంలో 3గ్రూపులు, వకృత్వంలో 25మంది పాల్గొన్నారు. వీరిలో జానపద నృత్యంలో శ్రీవర్ణిణీ గ్రూపు, జానపదగీతంలో లిఖిత గ్రూపు, వక్కృత్వంలో వంశీకృష్ణ, కబడ్డీలో బాలురు ఇద్దరు, బాలికలు ఇద్దరు, ప్రథమ స్థానంలో గెలుపొందారు. ప్రథమ స్థానంలో గెలిచినవారు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనాల్సి ఉంటుందన్నారు. జిల్లా స్థాయిలో గెలిచిన వారికి జిల్లా అడిషనల్ కలెక్టర్ నర్సింహ్మారెడ్డి, జిల్లా యువజన, క్రీడల అధికారి బలరా మారావులు న్యాయనిర్ణేతలుగా ఉండి విజేతలకు సర్టిఫికెట్లను అందజేశారు. దీనిలో సంబంధిత అధికారి జానకిరామ్, పలువురు అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### ఉప్పరిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించిన జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య



ఉప్పరిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించిన జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య, పాల్గొన్న డిఇఓ విజయకుమారి, కౌన్సిలర్ పి.పాండు, మాజీ సర్పంచు కె.రవీందర్, ఉపాధ్యాయులు, తదితరులు

**శామీర్‌పేట, జనవరి 3, ప్రభాతవార్త**

ఉప్పరిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలను మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య సందర్శించి తనిఖీ చేశారు. మంగళవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని ఉప్పరిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో మన ఊరు, మనబడి కార్యక్రమంలో భాగంగ జిల్లా డిఇఓ విజయకుమారితో కలిసి విచ్చేసి ఆకస్మికంగ తనిఖీ చేసి పరిశీలించారు. పాఠశాలలో జరుగుతున్న పనులు, పరిస్థితిని ఆయన అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ పి.పాండు, మాజీ సర్పంచులు కె.రవీందర్, వి.లక్ష్మినారాయణ, ప్రధానోపాద్యాయులు కుమార్, ఉపాధ్యాయులు సత్యం, రాజు, పలువురు ఉపాధ్యాయులు, పాల్గొన్నారు. ఆయన

### శివశివానికాలనీకి వెళ్లే దారిలో చెత్తచెదారం..దుర్వాసన

..డంపింగ్‌యార్డులా తలపిస్తున్న వైనం..?

**శామీర్‌పేట, జనవరి 3, ప్రభాతవార్త**



దేవరయాంజాల్‌లోని శివశివానికాలనీ (మల్లన్నకాలనీ) పక్కనే చెత్తచెదారం వేస్తూ డంపింగ్‌యార్డులా మారిన దృశ్యం

తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని దేవరయాంజాల్‌లో గల శివశివానికాలనీ (మల్లన్నకాలనీ) పక్కనే చేరువలో చెత్తచెదారం వేస్తూ డంపింగ్‌యార్డుల మారింది. దీంతో ఆ కాలనీల ప్రజలకు, రాకపోకలు నిర్వహించేవారికి దుర్వాసనలు వస్తూ ఇబ్బందులకు గురవుతున్నారు. తూంకుంట మున్సిపాల్టీ దేవరయాంజాల్ సమీపంలో డంపింగ్‌యార్డుకు స్థలం కేటాయించినప్పటికీ, ఉన్నప్పటికీ శివశివానికాలనీకి చేరువలో దేవరయాంజాల్‌తో పాటు వివిధ కాలనీల, గోదాములకు సంబంధించి, వివిధ గోదాముల కెమికల్స్, డబ్బులు పలు చెత్తచెదారం అంత కూడ ఈ స్థలంలోనే వేయటంతో ఆ ప్రాంతం అంత కూడ దుర్వాసనగా మారుతుంది. గోడౌన్ల నుంచి కూడ వేస్టేజ్‌ను తీసుకవచ్చి వేస్తూ ఆ ప్రాంతాన్ని అంత కలుషితం చేస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. మున్సిపాల్టీ నుంచి సంబంధిత అధికారుల పర్యవేక్షణలు, సందర్శనలు కరువుకావటం వల్లనే ఈ దుస్థితికి చేరిందని స్పష్టం అవుతుంది. పర్యావరణ పరిరక్షణ కోసం, అటవీ సంపద వనసంరక్షణ కోసం నిధులు ఖర్చు చేస్తున్నా ఈ ప్రాంతంలో మాత్రం అలాంటివి కనిపించని పరిస్థితి ఉంది. శివశివానికాలనీ (మల్లన్నకాలనీ)కి చేరువలో ప్రారంభంలోనే వెళుతుంటే పక్కనే చెత్త డంప్ చేస్తున్న స్థలం దర్శనం ఇస్తుందని చెప్పవచ్చు. ఈ విషయంపై మున్సిపల్ చైర్మన్, వైస్‌చైర్మన్, ప్రజాప్రతినిధులు, కమిషనర్, సంబంధిత అధికారులు పర్యటించి పరిశీలించి చెత్తవేయకుండ డంపింగ్‌యార్డుకు తరలిస్తే బాగుంటుందని ప్రాంతం అంత కలుషితం కాకుండ ఉంటుందని పలువురు పేర్కొంటున్నారు.

### రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి...ఇద్దరికి తీవ్ర గాయాలు

**బషీరాబాద్, జనవరి 03, ప్రభాతవార్త:** ఆటో మరియు బైకు ఢీ కొన్న సంఘటనలో ఒక వ్యక్తి మృతిచెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన బషీరాబాద్ మండల పరిధిలోని కాశీంపూర్ గేటు సమీపంలో మంగళవారం సాయంత్రం చోటు చేసుకుంది. బషీరాబాద్ ఎస్ఐ విద్యాచరణ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం బషీరాబాద్ నుండి తాండూర్ కు ప్రయాణికులను తీసుకువెళ్తున్న ఆటో. తాండూర్ నుండి బషీరాబాద్ వైపు వస్తున్న ద్విచక్ర వాహనాలు కాశీంపూర్ సమీపంలోని నారాయణ పూర్ గేటు మలుపు వద్ద ఢీకొన్న సంఘటనలో ద్విచక్ర వాహనదారుడికి తీవ్ర గాయాలు కావటంతో సంఘటన స్థలంలోనే మృతి చెందాడు. ఆటోలో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలు కావటంతో తాండూర్ జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ద్విచక్ర వాహనదారుడు కొడంగాల్ మండలం టేకులకోడ్ గ్రామానికి చెందిన వెంకటేష్ గౌడ్‌గా గుర్తించి వారి కుటుంబ సభ్యులకు పోలీసులు సమాచారం అందించినట్లు పేర్కొన్నారు. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నామన్నారు.

### వినియోగదారులకు బహుమతులు అందించనుంది

నాగారం జనవరి3, ప్రభాతవార్త : అతిపెద్ద క్రిప్టో పెట్టుబడి యాప్ కాయిన్‌స్వీచ్, క్రిప్టో కమ్యూనిటీ కోసం కాయిన్‌స్వీచ్ ప్రో లీగ్‌ని ప్రకటించింది. ట్రేడింగ్ లీగ్ తన ర్యాంకింగ్‌ను పెంచుకునేందుకు తమ ట్రేడింగ్ అనుభవాన్ని వినియోగించుకునే నైపుణ్యం కలిగిన వ్యాపారులకు మొత్తం రూ.10లక్షల విలువైన బహుమతులను అందిస్తుండగా, టాప్ ట్రేడర్ పోటిలో గెలవనున్నారు. పోటిలో గెలిచేందుకు వినియోగదారుడు కాయిన్‌స్వీచ్ ప్రో ప్లాట్‌ఫారమ్‌లో వ్యాపారం చేయాలి టాప్ వ్యాపారులు సూపర్ బైక్ ఐఫోన్ ఎక్స్‌బాక్స్ కన్సోల్ మరియు బిట్‌కాయిన్‌లో రివార్డులతో సహ బహుమతులు గెలుచుకుంటారని వెల్లడించింది.

### దమ్మాయిగూడ మున్సిపాలిటీ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత



దమ్మాయిగూడ మున్సిపల్ 4వ వార్డులో భూగర్భ మురికి కాలువ పనులకు శంకుస్థాపన చేస్తున్న మున్సిపల్ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్

**కీసర, జనవరి3, ప్రభాతవార్త:**

దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలలోని అన్ని వార్డులలోని కాలనీలను అభివృద్ధి చేయడానికి అధిక నిధులు కేటాయించి అధిక ప్రాధాన్యతను ఇస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. మంగళవారం 4వ వార్డులో ఇస్త్రారి కాలనీ, ఈడెన్ గార్డెన్స్‌లో మున్సిపల్ నిధులు 20 లక్షలతో భూగర్భ మురికి కాలువ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. దశలవారిగా ఆయా కాలనీల్లో అభివృద్ధి పనులను చేపడతామన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి మల్లారెడ్డి సహకారంతో దమ్మాయిగూడ మున్సిపాలిటీ ఎంతగానో అభివృద్ధి చెందుతుందన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్ర దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. మున్సిపల్‌ల సర్వతోముఖాభివృద్ధికి టీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేసి అధిక నిధులు కేటాయిస్తుందని ఆమే చెప్పారు. కాలనీల అభివృద్ధికి ప్రజలంతా భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్‌రెడ్డి, కమీషనర్ స్వామి, 4వ వార్డు కౌన్సిలర్ మంగళపురి వెంకటేష్, నాయకులు వసుపతి శ్రీకాంత్‌గౌడ్, సంపనబోలు హరిగౌడ్, కొత్త శ్రీనివాస్‌గౌడ్, ఖాజామియా, వినయ్, బాకర్, మణికంఠ, కనకయ్య, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ మహేందర్‌రెడ్డి

**కీసర, జనవరి3, ప్రభాతవార్త:**

రాష్ట్ర కార్మిఖ శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డికి మండలంలోని గోదుమకుంట గ్రామ సర్పంచ్ ఆకిటి మహేందర్‌రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆంగ్ల నూతన సంవత్సరం 2023లో ప్రజలు కొత్త ఆలోచనలు, సరికొత్త నిర్ణయాలు, ఆశలు, ఆశయాలతో ముందుకెళ్లాలన్నారు. నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరి జీవితానికి వారి శ్రేయస్సుతో పాటు ఆనందాన్ని తీసుకువస్తుందని ఆకాంక్షిస్తూ మండల ప్రజలకు 2023 నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సోమని ఆంజనేయులు, మేడ్చల్ జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు బీర సురేష్ పాల్గొన్నారు.

### మానవత్వం చాటిన ఆవినాష్‌రెడ్డి...



చెక్కును అందజేస్తున్న జడ్పీటీసీ

**షాబాద్, జనవరి 3, ప్రభాతవార్త :**

షాబాద్ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి మరోసారి మానవత్వాన్ని చాటుకున్నారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకునే తత్వం గల అవినాష్‌రెడ్డి షాబాద్‌కు చెందిన నవనీత సామ్యూల్ దివ్యాంగ బాలుడు రాజు ఆరోగ్య పరిస్థితిపై చల్లించిపోయారు. పుట్టుకతోనే తలలో దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతున్న రాజుకు మెరుగైన వైద్యం అందించేందుకు ముందుకువచ్చి ఆపరేషన్ నిమిత్తం రూ.1లక్ష చెక్కును వారికి అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఆపదలో ఉన్న నిరుపేదలను ఆదుకుంటామన్నారు. ఆయన వెంట ఏఎంసీ మాజీ చైర్మెన్ నక్క శ్రీనివాస్‌గౌడ్, రాందేవాయాదవ్ ఉన్నారు.

## ప్రజల వద్దకే ఆర్టీసీ

**శంకర్‌పల్లి, జనవరి 3, ప్రభాతవార్త :**

శంకర్‌పల్లి బస్టాండ్‌లో ప్రజల వద్దకు ఆర్టీసీ అనే కార్యక్రమాన్ని హైదరాబాద్-2 డిపో మేనేజర్ అండాలు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. పెళ్లిలకు, శుభకార్యాలకు 10శాతం రాయితీ ముందుగా బుక్ చేసుకునే వాళ్లకు రాయితీ ఇవ్వడం జరుగుతుందన్నారు. 12ఏళ్లలోపు బాలురకు ఉచిత పాసులు, 18ఏళ్ల లోపు బాలికలకు ఉచిత బస్సుసౌకర్యం కల్పించడం జరుగుతుందని సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ తెలిపారు. ఈకార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ఉషశ్రీ, శంకర్‌పల్లి బస్టాండ్ కంట్రోలర్ గోపాల్‌రెడ్డి, బస్ పాస్ కృష్ణ, ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

### మున్సిపల్‌లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత

**శంకర్‌పల్లి, జనవరి 3, ప్రభాతవార్త :**

మున్సిపల్‌లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇస్తానని శంకర్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ సాత విజయలక్ష్మిప్రవీణ్‌కుమార్ తెలిపారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని 3,15 వార్డులో 14లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... మున్సిపల్ మౌలిక సధుపాయాల కల్పనకు మొదటి ప్రాధన్యాత ఇచ్చి జిల్లాలోనే ఆదర్శ మున్సిపాలిటీ చేయడానికి నిరంతరం పాటుపాడుతానన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జ్ఞానేశ్వర్, మున్సిపల్ వైస్ చైర్మెన్ బి.వెంకట్‌రాంరెడ్డి, కౌన్సిలర్లు పారి శ్ర రాధాబాలకృష్ణ, వాణి శ్రీప్రకాష్, లావణ్యశ్రీనివాస్‌రెడ్డి, ఏఈ, మున్సిపల్ సిబ్బంది, నాయకులు తదితరులు ఉన్నారు.



-డ్రైనేజ్ పనులను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

## గ్రామాభివృద్ధే లక్ష్యంగా ముందుకుసాగుదాం

**-అండర్ డ్రైనేజీ పనులను ప్రారంభించిన ఎంపిటిసి**



నందిగామ ఎడవవార్డులో అండర్ డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎంపిటిసి కొమ్ము కృష్ణ, తదితరులు

**నందిగామ జనవరి 3,ప్రభాతవార్త :**
మండల కేంద్రమైన నందిగామ గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకుసాగుదామని, అందుకు అందరూ సహకరించాలని నందిగామ ఎంపిటిసి=2 కొమ్ము కృష్ణ కోరారు. మంగళవారం గ్రామంలోని ఎడవ వార్డులో ఎంపిటిసి=2 నిధులతో అండర్ డ్రైనేజీ నిర్మాణ పనులకు భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అభివృద్ధి నిర్మాణ పనులకు ప్రతి ఒక్కరు సహకరించడం పట్ల కాలనీ ప్రజలను అభినందించారు. కాలనీలోని చెన్నగళ్ల దశరథ ఇంటి నుండి బోంగుపల్లీ రామయ్య ఇంటి వరకు అండర్ డ్రైనేజీ పనులు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ బోమ్మగళ్ల నర్సింహ్మా, సింగిల్ విండో డైరెక్టర్ కుందారం వెంకట్ రెడ్డి, సి. నర్సింలు, చెన్నగళ్ల దశరథ, కొంగర వెంకటేష్, జాంగారి బిక్షపతి ,నానగారి మైపాల్ ,కృష్ణ, దాసరి చెన్నయ్య, కొమ్ము సాయి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారుడికి సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



లబ్ధిదారుడికి చెక్కు అందజేస్తున్న శ్రీనివాస్, తదితరులు

**తలకొండపల్లి జనవరి 3,ప్రభాతవార్త :**
ఆపదలో ఉన్నవారికి సిఎంఆర్ఎఫ్ పథకం ఆపన్న హస్తాంగా మారిందని బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం తలకొండపల్లి మండల పరిధిలోని వీరన్నపల్లి గ్రామానికి చెందిన బేబి శ్రావ్య ,యాదయ్యకి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సహకారంతో మంజూరైన 34వేల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కును బిఆర్ఎస్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వీరన్నలపల్లి సర్పంచ్ నాగమణి లింగం గౌడ్, వార్డు సభ్యుడు విజయ్ కుమార్, వెంకట్ రెడ్డి, సజ్జు పాషా, బాల కుమార్ గౌడ్, వెంకటయ్య, శేఖర్, కృష్ణయ్య, శేఖర్, సుల్తాన్, రవి, పాల్గొన్నారు.

## పాఠశాలకు ఆట వస్తువులు అందజేత

**తలకొండపల్లి జనవరి3,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని జంగారెడ్డిపల్లి ప్రైమరీ స్కూల్ ఆవరణలో జంగారెడ్డి సర్పంచ్ వరలక్ష్మీ రాజేందర్ రెడ్డి సమక్షంలో దాత 6వ.వార్డు మెంబర్ వనపర్తి కృష్ణస్వామి సొంత డబ్బులతో స్కూల్ విద్యార్థులకు గ్రీన్ బోర్డులు, ఆట వస్తువులు, విద్యార్థులకు సంబంధించిన స్టేషనరీని సర్పంచ్ చేతుల మీదుగా స్కూల్ విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీచర్ మీనా, సర్పంచ్ చంద్రమౌళి, నరసింహ రెడ్డి, తిరుమణి యాదయ్య గౌడ్, శేఖర్ రెడ్డి, నరశీను, ఉప్పు రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్, సాలువయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిపి నిర్మలకు సత్కారం



**తలకొండపల్లి జనవరి3,ప్రభాతవార్త :**
భారతదేశ మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సామాజిక సంఘ సేవకురాలు మహిళలకు ఆదర్శ ప్రాయులైన సావిత్రి బాయి పూలే 192వ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని రవీంద్రభారతీలో జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ,బిసి మహిళా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సావిత్రి బాయి పూలే రాష్ట్ర స్థాయి పురస్కారం 2023 కార్యక్రమంలో బిసి మహిళా విభాగంలో ఉత్తమ ప్రజాసేవకురాలుగా తలకొండపల్లి మండల ఎంపిపి తీరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్‌ను కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించి పురస్కారాన్ని అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, జాతీయ మహిళా సంఘం చైర్మన్ మణిమంజరీ, చెర్లపల్లి కార్పొరేషన్ మేయర్ బొంతు శ్రీదేవి రామ్మోహన్, సిగం నాగేశ్వర్ గౌడ్, బిసి సంక్షేమ సంఘం సభ్యులు, మహిళా సంఘం సభ్యులు, వివిధ విభాగాలలో సేవలందిస్తున్న మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## గోవిందా...గోవిందా

**-నేతలు కలిసిన శుభవేళ**

**నందిగామ జనవరి3,ప్రభాతవార్త :** బ్రదర్ హ్యాపి న్యూఇయర్ అంటూ ఒకరినోకరు ఆలింగనం చేసుకున్నారు. కొందరు షేక్ హ్యాండ్ ఇచ్చుకుంటూ న్యూఇయర్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మరికొందరు వైకుంఠ ఏకాదశి పర్వదినం రోజున వివిధ పార్టీల నాయకులు కలిశారు. ప్రేమతో పలకరించుకున్నారు. మండల కేంద్రమైన నందిగామలో వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శివరామాంజనేయ స్వామి దేవాలయంలో సోమవారం బిఆర్ఎస్, కాంగ్రెస్, టిడిపి, బిజెపి పార్టీలకు చెందిన నాయకులు ఆలయంలో ఉత్తర ద్వారం ద్వార దర్శనం చేసుకున్నారు. అందరం బాగుండాలి.. అందులో నేనుండాలని ప్రతి ఒక్కరు భగవంతుని వెడుకున్నారు. పార్టీలు వేరైనా భగవంతుని సన్నిదిలో అందరూ కలవడం, ఒకరినోకరు ప్రేమ, అప్యాయత, అనురాగంతో పకలరించుకోవడం చూపరులకు ఫ్రేండ్‌షిప్ డే వేడుకలను తలపిచ్చింది .పార్టీలు వేరైనా మేమంతా ఒక్కటే అన్న భావన భగవంతుని సన్నిదిలో గ్రామానికి చెందిన ముఖ్యనాయకులంతా ఆత్మీయ సమ్మేళనాన్ని తలపించడం ప్రత్యేక ఆకర్శగా నిలిచింది. ఈ వేడుకల్లో ఎంపిటిసి=2 కొమ్ము కృష్ణ, మాజీ సర్పంచ్ వంకాయల రాంరెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఆర్. రవిందర్ రెడ్డి, మండల ఉత్తమ రైతు అవారునడ గ్రహీత జిల్లెల బాల్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ కుందారం వెంకట్ రెడ్డి, సి. నర్సింలు, బి. కృష్ణా రెడ్డి, రిటైర్డ్ ఎస్సై ఎం. ప్రభయ్య, మరికొందరు ఉన్నారు.



వైకుంఠ ఏకాదశి పర్వదినంను కలిసిన వివిధ పార్టీ నాయకుల దృశ్యం

# ఘనంగా సావిత్రిభాయి పూలే జయంతి



తలకొండపల్లిలో కెజిబివి పాఠశాలల్లో సావిత్రి భాయి జయంతి వేడుకలు



మొయినాబాద్‌లో సావిత్రిభాయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బిఎస్పీ నాయకులు



ఆమనగల్లులో నివాళులు అర్పిస్తున్న సావిత్రిభాయి పూలే అభిమానులు



సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని మంగళవారం జిల్లా పరిషత్ పాఠశాలలోని ఆమె విగ్రహానికి పూల మాలలు వెసి నివాళులర్పించిన విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి, చేవెళ్ల ఎంపి రంజిత్‌రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, ఎంపిపి విజలయలక్ష్మి, జడ్‌పిటిసి మాలతీ, వైస్ చైర్మన్‌న శివప్రసాద్, చేవెళ్ల సర్పంచ్ బండారి శైలజ తదితరులు (చేవెళ్ళ – ప్రభాతవార్త)

**తలకొండపల్లి మండలంలో**

**తలకొండపల్లి జనవరి3,ప్రభాతవార్త :** తలకొండపల్లి కెజిబివి పాఠశాలలో మొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే జయంతి కార్యక్రమాన్ని టిఎస్‌యుటిఎఫ్ తలకొండపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటీ మెంబర్ బి.రాములయ్య జిల్లా నాయకులు ఎం.విష్ణుమూర్తి, మండల అధ్యక్షుడు జె. ఆంజనేయులు, నాయకులు సిహెచ్ .యాదయ్య, మల్లేష్, శేఖర్, విజయ్, కెజిబివి మేడం రేణుక ,ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**మొయినాబాద్ మండలంలో**

**మొయినాబాద్, డిసెంబర్ 03, ప్రభాతవార్త :** మొయినాబాద్ మండల కేంద్రంలోని డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదట ఘనంగా ఈ దేశపు చదువుల తల్లి ఈ దేశ సరస్వతి సావిత్రిబాయి పూలే 192 జయంతిని మంగళవారం బిఎస్పిపార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఎస్పి మండల వైస్ ప్రెసిడెంట్ విక్రమ్ రాయ్ మాట్లాడుతూ ఈ దేశంలో మొట్టమెదటి చదువు నేర్చుకున్న మహిళా అని ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి మండల సెక్రెటరి అజేయ్ కుమార్, నిర్సింహయాదవ్ ఎగ్సిగేటవ్ బెంబర్, రామగళ్ల గిరిబాబు, దర్గ ప్రసాద్, ఎగ్జిగేటవ్ బెంబర్, బిక్షపతి యాదవ్, పాండు గౌడ్, అమ్దాపూర్ శ్రీను తధితరులు పాల్గోన్నారు,

**తలకొండపల్లి మండలంలో**

**తలకొండపల్లి జనవరి3,ప్రభాతవార్త :** తలకొండపల్లి కెజిబివి పాఠశాలలో మొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే జయంతి కార్యక్రమాన్ని టిఎస్‌యు టిఎఫ్ తలకొండపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటీ మెంబర్ బి.రాములయ్య జిల్లా నాయకులు ఎం.విష్ణుమూర్తి, మండల అధ్యక్షుడు జె.ఆంజనేయులు, నాయకులు సిహెచ్ .యాదయ్య, మల్లేష్, శేఖర్, విజయ్, కెజిబివి మేడం రేణుక ,ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**మొయినాబాద్ మండలంలో**

**మొయినాబాద్, డిసెంబర్ 03, ప్రభాతవార్త :** మొయినాబాద్ మండల కేంద్రంలోని డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదట ఘనంగా ఈ దేశపు చదువుల తల్లి ఈ దేశ సరస్వతి సావిత్రిబాయి పూలే 192 జయంతిని మంగళవారం బిఎస్పిపార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఎస్పి మండల వైస్ ప్రెసిడెంట్ విక్రమ్ రాయ్ మాట్లాడుతూ ఈ దేశంలో మొట్టమెదటి చదువు నేర్చుకున్న మహిళా అని ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి మండల సెక్రెటరి అజేయ్ కుమార్, నిర్సింహయాదవ్ ఎగ్సిగేటవ్ బెంబర్, రామగళ్ల గిరిబాబు, దర్గ ప్రసాద్, ఎగ్జిగేటవ్ బెంబర్, బిక్షపతి యాదవ్, పాండు గౌడ్, అమ్దాపూర్ శ్రీను పాల్గోన్నారు.

**ఆమనగల్లు మండలంలో**

**ఆమనగల్లు, జనవరి03, ప్రభాతవార్త:** మహిళల విద్యాభివృద్దికి విశేష కృషి చేసిన దేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిభాయి పూలే 192వ జయంతిని మంగళవారం ఆమె అభిమానులు ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటాన్ని ఏర్పాటు చేసుకుని పూలమాలలు వేసి నివాళులు అర్పించి జయంతి వేడుకలు చేశారు. కార్యక్రమంలో సుధాకర్, కొమ్ము తిరుపతి, వర్కాల శేఖర్, గోరిగె వెంకటయ్య, కృష్ణయ్య, వంకేశ్వరం భీమయ్య, పులికంటి మైసయ్య, పూసలి పరమేశ్, దప్పు మహేశ్, మహేశ్, విఠాయిపల్లి రమేశ్, దశరథం, పూసలి వెంకటేశ్, కె. సంతోష్, లక్ష్మణ్‌రాథోడ్, జగన్, అయోధ్య తదితరులు పాల్గొన్నారు.

**యాచారం మండలంలో**

**యాచారం, జనవరి 03 ప్రభాతవార్త :** సంఘ సంస్కర్త, దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిభాయి పూలే 192వ జయంతిని మంగళవారం యాచారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేశ మహిళలకు స్ఫూర్తి ప్రధాత సావిత్రిభాయి పూలే అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని మహిళా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు జ్యోతిరెడ్డి, వరలక్ష్మిలను ఎంఈవో వెంకటరెడ్డి, నోడల్ ఆఫీసర్ రాందాస్‌లు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు జిల్లా నాయకులు సత్తు పాండు రంగారెడ్డి, ప్రధానోపాధ్యాయులు భాస్కర్, రాజేందర్, సురేష్, అన్ని సంఘాల మండల భాద్యులు బాలకృష్ణ, శ్రీను, మహేష్, యాదగిరి, నర్సింహ, అంజయ్య, యాదగిరి , మల్లేష్, సాబేర్ తదితరులు పాల్గొన్నారు.

**షాబాద్ మండలంలో**

**షాబాద్, జనవరి 3, ప్రభాతవార్త :** మహిళల తేజోమూర్తి, భారత తొలి ఉపాధ్యాయురాలు, తొలి సామాజిక విప్లవకారిణి, కులవ్యవస్థకు చరమగీతం పాడిన సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని షాబాద్ సర్పంచ్ తమ్మలి సుబ్రమణ్యేశ్వరీ, ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీశైలం తెలిపారు. మంగళవారం సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని షాబాద్ మండల కేంద్రంలో బాలిక ఉన్నత పాఠశాల ఆవరణలో సావిత్రిబాయి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు కిరణ్, స్వచ్ఛ భారత్ సెల్ రాష్ట్ర కన్వీనర్ రాము, నాయకులు రవిచారి, రవి, ప్రశాంత్, రాకేష్, జనార్దన్, మహేష్, మల్లిఖార్జున్, యాదయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.



ప్రధానోపాధ్యాయురాళ్లను సన్మానిసు_న్న దృశ్యం



సావిత్రిబాయి పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న సర్పంచ్



పూలే దంపతులకు నివాళులర్పిస్తున్న టీఎస్‌యూటీఎఫ్ నాయకులు

**షాద్‌నగర్‌లో**

**షాద్‌నగర్, జనవరి 3, (ప్రభాతవార్త) :** టీఎస్‌యూటీఎఫ్ షాద్‌నగర్ వారి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 192 వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఫరూక్‌నగర్ మండల పరిధిలోని ఎమ్మార్సీ భవనంలోని పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటప్ప, జిల్లా కార్యదర్శులు ఎన్. నర్సింలు, డబ్ల్యూ శ్యామలదేవి, బి.కృష్ణయ్య, సత్యం, పి.శేఖర్‌గౌడ్, బి.సమత, ఎల్.బాలయ్య, ఎం.చంద్రశేఖర్, సుధాకర్‌రెడ్డి, కుర్మయ్య, రవీంద్రనాథ్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తున్న అధికార పార్టీ నాయకులు

**- బిజెపి సీనియర్ నాయకుడు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి**

**- పాతజాతీయ రహదారి విస్తరణలో అన్ని అవకతవకలే**

**- కేవలం మూడున్నర కిలో మీటర్లకు రూ.46 కోట్లు ఎందుకో చెప్పాలి?**

**షాద్‌నగర్, జనవరి 3, (ప్రభాతవార్త) :**
షాద్‌నగర్ నియోజకవర్గంలో అధికార పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తున్నారని బీజేపీ సీనియర్ నాయకుడు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మంగళవారం షాద్‌నగర్ పట్టణంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో బీజేపీ నాయకులు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకుడు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... షాద్‌నగర్ పరిధిలోని అన్నారం వై జంక్షన్ నుంచి కొత్తూరు వరకు గల పాత జాతీయ రహదారి విస్తరణ పనులలో అధికారులు, ప్రజాప్రతినిధులు నేటి వరకు స్పష్టత ఇవ్వకపోవడంతో అనేక అనుమానాలకు తావిస్తున్నాయని ఆయన ఆరోపించారు. విస్తరణలో భాగంగా షాద్‌నగర్ పట్టణంలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న షాపుల యాజమానులు ఎంతో ఇబ్బందులు పడుతుంటే ఎవరు పట్టించుకోవడం లేదని, అదేవిధంగా ఆర్ అండ్ బి అధికారులు సహితం ఇప్పటి వరకు ప్రజలతో ఏలాంటి సమావేశాలు నిర్వహించకుండా ఇష్టానుసారంగా వ్యవహరించడం చాలా బాధకరమైన విషయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జనవరి 5న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ విస్తరణలో ఇండ్లను కోల్పోతున్న యాజమానులతో సమావేశం ఏర్పాటు చేసి చర్చించిస్తామని హామీ ఇచ్చారని, ఆ హామీ ప్రకారం రేపు ఎమ్మెల్యే ఎక్కడున్నా వచ్చి వారితో సమావేశం నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. నచ్చిన వారు ఉంటేనే రోడ్డు విస్తరణ 50 ఫీట్ల లోపు, నచ్చని వారు ఉంటే 100 ఫీట్ల రహదారి అనే విధంగా పట్టణంలో ప్రచారం జరుగుతుందని దీని వెనుక ఏం మతలబు ఉందో ప్రజలకు వివరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ రహదారి పనులకు సంబంధించిన బ్లూ ప్రింట్ ప్రజలకు ఎందుకు వివరించలేదని ఆయన ప్రశ్నించారు. నిధుల కేటాయింపు విషయంలో కూడా దాదాపు పది కిలోమీటర్ల వరకు నిర్వహించే పనులకు 49 కోట్ల మేర రూపాయలు వెచ్చిస్తే పట్టణంలో మూడున్నర




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి

కిలోమీటర్ల వరకు మరో 46 కోట్లు వెచ్చిస్తున్నట్లు చెబుతున్న అధికారులు ఇందులో ఇంత వ్యత్యాసం ఎందుకు వచ్చిందో ప్రజలకు కూడా వివరించాల్సిన అవసరం ఉందన్నారు. బాధితులకు స్పష్టత ఇవ్వాల్సిన సందర్భంగా వారిని గాలికి వదిలేసి అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం విచారకరమని ఆయన అన్నారు. అదేవిధంగా నగర శివారులోని రెడ్ రోజ్ గార్డెన్ వద్ద సహితం కొంత రోడ్డు పనులు సరిచేయాలని ప్రమాదాలు జరగవని ఆయన పేర్కొన్నారు. రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా దేవాలయాలను, రథశాలలను టార్గెట్ చేస్తూ వాటిని కూల్చివేస్తామని చెప్పడం మంచిది కాదని ఆయన అన్నారు. హిందూ దేవాలయాలు, రథశాలలను లక్ష్యంగా చూసుకొని ప్రభుత్వం అభివృద్ధి పేరిట విధ్వంసం సాగిస్తుందని ఆయన అన్నారు. ఆలయాల పరిరక్షణ కోసం బీజేపీ నడుంబిగిస్తుందని, త్వరలోనే పెద్ద ఎత్తున ప్రణాళికతో ఆందోళనకు శ్రీకారం చుట్టబోతున్నట్లు ఆయన మీడియాకు వివరించారు. అనంతరం ఇటీవల చౌదరిగూడ మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన బోయ కురుమయ్యను ఘనంగా సన్మానించి స్వీట్లు తినిపించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు విజయభాస్కర్, నరసింహ యాదవ్, బోయ కురుమయ్య, ఆకుల ప్రదీప్, ఋషికేష్, మోహన్ నాయక్, సుధాకర్, బోయ అశోక్, ప్యాట అశోక్, కిషన్ నాయక్, రవి, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి క్రీడోత్సవాలను విజయవంతం చేయండి

**ఇబ్రహీంపట్నం, జనవరి 3, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రజలు సంక్రాంతి క్రీడోత్సవాలను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, పిఎన్‌యం, ఐద్వ సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంగళవారం ఓ సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ నెల 8,9,10వ తేదిన వాలీ బాల్, రంగోలి, టగ్ ఆఫ్ వార్ క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వాలీ బాల్‌కు ప్రవేశ రుసుము రూ.1000గా నిర్ణయించారు. మొదటి బహుమతిగా రూ.22,222లు, రెండవ బహుమతిగా రూ.11,111గా నిర్ణయింనట్లు తెలిపారు. టగ్ ఆఫ్‌వార్ క్రీడకు ప్రవేశ రుసుము రూ.200లుగా నిర్ణయించారు. మొదటి బహుమతిగా రూ.5000లు, రెండవ బహుమతిగా రూ.3000లుగా నిర్ణయించినట్లు వివరించారు. రంగోలి పోటీలకు ప్రవేశ రుసుముకు రూ.100గా నిర్ణయించారు. మొదటి బహుమతిగా రూ.5000, రెండవ బహుమతిగా రూ.3000, మూడవ బహుమతిగా రూ.2000లుగా నిర్ణయించినట్లు సంఘాల నాయకులు వివరించారు. ఈ క్రీడలకు నియోజకవర్గంలోని యువత పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి శంకర్, ఉపాధ్యక్షులు మస్కు చరణ్, నాయకులు తరంగ్, లక్ష్మణ్, డివైఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి జగన్, ఉపాధ్యక్షుడు జంగయ్య, ఐద్వ జిల్లా అధ్యక్షురాలు విజయ, నాయకులు ఉమ, ఇందిరా, వివియస్ నాయకులువిఘ్నేష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, పిఎన్‌యం, ఐద్వ సంఘాల నాయకులు.

## చుట్టం చూపుగా వచ్చి...దెయ్యమై పట్టారు

**-రహదారిని ఆక్రమించారని గ్రామస్తులు ఆందోళన**



రహదారిని వదలాలని ఆందోళన చేస్తున్న ఇరు గ్రామాల రైతులు, గ్రామస్థులు

**నందిగామ జనవరి3,ప్రభాతవార్త :**
చుట్టం చూపుగా వచ్చి...మా గ్రామాలను ముక్కలు చేసి విభజించి పాలించేలా వ్యవహరిస్తున్నారని రైతులు, ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నందిగామ మండలం కణ్హాశాంతి వనం గ్రామపంచాయతీలో ఉన్న రాంచంద్రామిషన్ నిర్వాహకులు చుట్ట పక్కల ఉన్న గ్రామాల రైతుల ,గ్రామస్థుల జీవితాలతో ఆటలాడుకుంటూ..ఇబ్బందుల పాటు చేస్తున్నారని బుగ్గోనిగూడ ,దామర్లపల్లి గ్రామాల రైతులు, గ్రామస్థులు రోడ్డుపై బైఠాయించి ఆందోళన వ్యక్తం చేశారు. బుగ్గోని గూడ గ్రామం నుండి దామర్లపల్లి వెళ్లే రహదారిని ఆక్రమించి సిమెంట్ పలకాలు వేయడాన్ని ఇరుగ్రామాల ప్రజలు, రైతులు తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేస్తున్నారు. గ్రామాలకు వేళ్లే రహదారిని వదలకుండా రామచంద్ర మిషన్ నిర్వాహకులు వ్యవహరిస్తున్న తీరుపై సంబంధిత శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకొని న్యాయం చేయాలంటూ మొరపెట్టుకుంటున్నారు.

## ఎంఆర్‌సి భవనాల మరమ్మతులకు నిధులు కేటాయించండి

**ఆమనగల్లు, జనవరి03, ప్రభాతవార్త:** దెబ్బతిన్న ఎంఆర్‌సి భవనాలను మరమ్మతులు చేయించేందుకు తగినన్ని నిధులు కేటాయించాలని కోరుతూ మండల విద్యాధికారి సర్దార్‌నాయక్ స్థానిక ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్‌ను కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల మండలాలలోని ఎంఆర్‌సి భవనాలకు శిథిలావస్థ దశకు చేరుకుంటున్నాయని, వాటిని మరమ్మతులు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. దీనికి గాను ఎమ్మెల్యే ఒక్కో భవనానికి రూ. 2.50లక్షలు కేటాయిస్తామని నాల్గు మండలాలకు రూ. 10లక్షలు ఇస్తామని హామి ఇచ్చినట్లు విద్యాధికారి సర్దార్‌నాయక్ తెలిపారు.



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న ఎంఈఓ సర్దార్‌నాయక్

## అందరి సహకారంతోనే గ్రామం అభివృద్ధి



పద్మారం గ్రామంలో పారిశుధ్య పనులు చేయిస్తున్న సర్పంచ్ లక్ష్మీసుధ నర్సింహులు

**జిల్లెడు చౌదరిగూడ, జనవరి 03,(ప్రభాతవార్త):**
గ్రామంలోని ప్రజలందరి సహకారంతోనే గ్రామం పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందుతుందని జిల్లెడు చౌదరిగూడ మండలంలోని పద్మారం గ్రామ సర్పంచ్ లక్ష్మీసుధ నర్సింహులు అన్నారు. గ్రామంలో మంగళవారం పారిశుధ్య పనులు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలోని అన్ని వీధులలో గల చెత్త చెదారాన్ని ఎత్తి వేశారు. రోడ్డుకు ఇరువైపుల ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. మురుగు కాలువలలో ఉన్న చెత్త చెదారాన్ని ఎత్తి ఎత్తి వేసి మురుగు కాలువలను శుభ్రంగ చేశారు. రోడ్డు పక్కన ఉన్న పిచ్చి మొక్కలు గడ్డి తీసివేసి రోడ్లను శుభ్ర పరిచారు. పంచాయితీ ట్రాక్టర్ ద్వార గ్రామంలో ఉన్న చెత్తను మొత్తం ఎత్తి వేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సులభ పద్ధతిలో విద్యాభోదన చేసేందుకే టిఎల్ఎం

**యాచారం జనవరి 03 ప్రభాతవార్త**
విద్యార్థులకు సులభమైన పద్ధతిలో భోదించేందుకు అర్థమయ్యేందుకు టిఎల్ఎం ఉపయోగపడుతుందని మండల నోడల్ ఆఫీసర్ రాందాసు అన్నారు. మండల పరిధిలోని నందివనపర్తి ఉన్నత పాఠశాలలో మంగళవారం మండల స్థాయి టిఎల్ఎం మేళాను నిర్వహించారు. ఉపాధ్యాయులకు సృజనాత్మకత ఉన్నప్పుడే విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో భోదించవచ్చన్నారు. టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్‌తో విద్యార్థులు తొందరగా అర్థం చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. హాజరు శాతం మెరుగుపరిచేందుకు ఉపయోగపడుతుందన్నారు. వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు నైపుణ్యాలను ప్రదర్శించి టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్‌ను మేళాలో ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. నేడు టిఎల్ఎం మేళా ముగింపు కార్యక్రమం ఉంటుందని, ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

The General Public hereby informed that **KESHABOINI KIRAN KUMAR S/o KESHABOINI ASHOK,** aged about 23 years, Occ: Business, Resident of H.No. 2-13/a, Kanakamamidi Village, Moinabad Mandal, Ranga Reddy District-501504 has approached the Shriram Finance Ltd., Balanagar Branch, Hyderabad., by put his documents by way of Mortgage in respect of Schedule of Property to secure the future Liability towards Loan amount. If any person or person's having any objections, Right, claim, title, interest over the Schedule of Property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to **KESHABOINI KIRAN KUMAR S/o KESHABOINI ASHOK,** and no claim or no objection of any kind thereafter will be entertained.

**SCHEDULE OF THE PROPERTY**

All that the Plot No.138, admeasuring 400 Sq.Yds, in Sy.No.32/AA, Situated at Kanakamamidi Village, Kanakamamidi Grampanchayat, Moinabad Mandal, Ranga Reddy District., and Bounded by: North: 50' Feet Wide Road, South: Plot No.137, East: 33 Feet Wide Road, West: Plot No.119.

**Sd/- R. VENKATESHWAR RAO**
**Advocate**
# 5-3-29, Near Ramalayam Temple, Kukatpally, Hyderabad-72.
Cell: **9391093566, 8519985749.**

## ఘనంగా బీరప్ప జాతర



బీరప్ప జాతర వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్

**శంకర్‌పల్లి, జనవరి 3, ప్రభాతవార్త :**
శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని 6వ వార్డు చిన్న శంకర్‌పల్లిలో బీరప్ప జాతర ఘనంగా జరిగింది. బీరప్ప జాతర వేడుకల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ సాత విజయలక్ష్మిప్రవీణ్‌కుమార్, వైస్ చైర్మెన్ వెంకట్‌రాంరెడ్డి, జడ్పీటీసీ గోవిందమ్మగోపాల్‌రెడ్డి, సోసైటి చైర్మెన్ శశిధర్‌రెడ్డి, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు పాండురంగారెడ్డి ఉన్నారు.

VAARTHA CLASSIFIEDS

**డాక్యుమెంట్లు పోయినవి**

★ నేను అనగా చెంగల్ నరోత్తంరెడ్డి, S/o. బాలకిష్టా రెడ్డి, ఇం.నం.8/42/12/బి, సాయికాలనీ, శంకర్‌పల్లి జిల్లా, రంగారెడ్డి గారిని నాపేరున గల ఇంటి.నం. 14-3-78 గోషామహల్-హైదరాబాద్ డాక్యుమెంటు నం. 1566/57 గల దాని ఒరిజినల్ డాక్యుమెంట్లు యూనియన్ బ్యాంక్-శంకర్‌పల్లి నందు మిస్సింగ్ అయినవి.కావున ఇట్టి ఒరిజినల్ కాగితములు ఎవరికైనా దొరికినచో దయచేసి నాకు తెలుపుగలరు. P.No.9440067557.

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

